ప్రెస్ రిలీజ్

# ప్రతిష్టాత్మక ఐసిఎఐ అంతర్జాతీయ సదస్సు 'జ్ఞాన యజ్ఞ'కు ఆతిధ్యమిస్తున్న ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అంకౌంటెట్స్ ఆఫ్ ఇండియా

**హైదరాబాద్, 20 అక్టోబర్, 2016 :** ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసిఎఐ) **'జ్ఞాన యజ్ఞ - ది క్వెస్ట్ ఫర్ ఎక్సలెన్స్'** అనే అంశంతో హెచ్ఐసిసి **2016 అక్టోబర్ 22 మరియు 23 తారీఖులలో 2 రోజులపాటు హైదరాబాద్**లో ఒక అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్నది. ఈ సదస్సులో అకౌంటింగ్, ఫైనాన్స్ & బిజినెస్ రంగాలలో అత్యంత ప్రభావవంతమైన ఆలోచనలు కలిగిన వ్యక్తులతో ముఖాముఖిని ఏర్పాటుచేయడం జరిగింది. విద్యావేత్తలు, పరిశోధకులు, అభ్యాసకులు మరియు విధాన నిర్ణేతలు పాల్గొనే ఈ సదస్సులో అత్యాధునాత సమాచరంపై ప్రపంచ పోకడలు, సమస్యలు మరియు సవాళ్ళపై వారు తమ ఆలోచనలను పంచుకోవడం జరుగుతుంది.

ఒకవైపు ప్రభుత్వ మరియు ప్రభుత్వ సంస్థల పాలనలో స్థిరత్వం కొరకు పనిచేస్తూనే మరోవైపు దాని సభ్యులు ఎంతో సమర్ధతతో ఆర్ధిక నివేదికలను జతచేయడం ద్వారా వ్యాపార వృద్ధికి ఒక ఉత్ప్రేరకంగా ఉంటూ ప్రస్తుతం చార్టర్డ్ అకౌంటెన్సీ వృత్తి బహుముఖ అవతార్‌గా నిలుస్తోంది. నిరంతర మేధోమధనం ద్వారా సిఏ వృత్తి యొక్క అభివృద్ధి, పురోగతి మరియు గొప్పమలుపుతో దాని ఔన్యత్యాన్ని విస్తరించడమే దాని యొక్క శాశ్వత తపన.

దేశ విదేశాల నుండి అనేక మంది పాల్గొంటున్న ఈ సదస్సును 22 అక్టోబర్ 2016న ఉదయం 9.30 గం॥లకు **కేంద్ర పట్టణాభివృద్ధి మరియు పట్టణ దారిద్ర్య నిర్మూలన మరియు సమాచార, ప్రసారా శాఖా మంత్రి శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు** ప్రారంభిస్తారు. ఈ ప్రాంభోత్సవంలో **సిఏ. ఎమ్ దేవరాజ రెడ్డి, ప్రెసిడెంట్, ఐసిఎఐ, సిఏ. నీలేష్ ఎస్.వికాంసే,ఐసిఎఐల**తో పాటు ఐసిఎఐ కేంద్ర కమిటి సభ్యులు కూడా పాల్గొంటారు.

ఈ సదస్సులో ఆర్ధిక సంబంధమైన సమస్యలపై కొంత చర్చించడం జరుగుతుంది. సదస్సులో చర్చించే కొన్ని ప్రధాన సమస్యలు

- పారదర్శకమైన నివేదికల ద్వారా అకౌంటింగ్ ప్రమాణాలను మెరుగుపరచడం.
- నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సామర్థ్యం పెంచుకోవడం.
- జాతీయ అభివృద్ధికి దోహదపడే విధంగా ప్రభుత్వ రంగ ఆర్ధిక నిర్వహణను మెరుగుపరచడం – ముఖ్య పోకడలు
- జిఎస్‌టి అమలు – సిఏ వృత్తి యొక్క పాత్ర
- ఆమోద యోగ్యమైన మార్పు, దారితీసే మార్పు – గతంలో, ప్రస్తుతం, భవిష్యత్‌లో
- ప్రపంచ వ్యాప్తంగా – అకౌంటింగ్ వృత్తి
- అభివృద్ధి చెందుతున్న దృష్టాంతంలో సిఏ వృత్తి యొక్క దక్షత
- చిన్న మరియు మధ్య తరహా ప్రాక్టీస్ యూనిట్ల ద్వారా పోటీ తత్వం పెంచడం
- వ్యవస్థాపక విజన్‌తో భారతదేశ అభివృద్ధి
- కార్పొరేట్ మోసాలు – డిజిటల్ ఎకానమీలో నివారించడం, గుర్తించడం మరియు నిరోధించడం
- డిజిటల్ ప్రపంచంపై నమ్మకం – కృతిమ మేధస్సు / కృత్రిమ తెలివి సాంకేతికతల ఉపయోగం.

- ఐఎఫ్ఆర్ఎస్ 9 ఐఎఫ్ఆర్ఎస్ 15 మరియు ఐఎఫ్ఆర్ఎస్ 16ల నుండి దృష్టికి వస్తున్న సమస్యలు
- పోటీతత్వ సంస్కృతి పెరిగిపోవడం – దృష్టి కోణం & ముందున్న మార్గం.
- వృత్తి నైపుణ్యాన్ని సాధించడంలో నీతి నిజాయితీ మరియు నైతిక విలువల యొక్క ప్రాముఖ్యత
- బ్యాంకింగ్ రంగం – భారతదేశపు పరివర్తన మార్గంలో సంస్కరణలు

ఈ సందర్భంగా 23 ప్రాంతాల పరుధుల్లోని అకౌంటెంట్స్ ప్రాధాన్యత వహిస్తున్న ఆసియా పసిఫిక్‌కు చెందిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆసియా పసిఫిక్ ఆఫ్ అకౌంటెంట్స్ (సిఎపిఎ) సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్న సమయంలోనే సిఎపిఎ సమావేశాన్ని కూడా హైదరాబాద్‌లో అక్టోబర్ 20 మరియు 21, 2016న నిర్వహిస్తున్నారు. ఈ అంతర్జాతీయ సదస్సుకు 23 జ్యూరిసిడిక్షన్స్‌కు చెందిన అకౌంటింగ్ నిపుణులు కూడా హాజరు కానున్నారు.

నమ్మకం, ఔచిత్యం, ఆకాంక్ష, అంతరం మరియు ఉపయోగం అనే డిమాండ్లకు అనుగుణంగా అకౌంటింగ్ వృత్తి తిరిగి పునరంకితమౌతున్న ప్రస్తుత దశలో అంతర్జాతీయ సదస్సును నిర్వహించడమనేది ఒక సరైన సమయంగా చెప్పవచ్చు. ఉన్నత విలువలకు కట్టుబడుతూ మరోవైపు స్థిరత్వంపై దృష్టి పెడుతూ వాటాదారులు, నూతన అవిష్కరణలు, అకౌంటబిలిటీలో పెరుగుదల & పారదర్శకం, పరిపాలన & నివేదించడం మరియు తులనాత్మక ప్రయోజనాలు వంటి వైవిధ్యం కలిగిన వివిధ సమస్యలపై ఇప్పుడు దృష్టి పెట్టవలసి ఉంటుంది. రాబోయే కాలంలో విజయం కోసం దీనిని ఒక 'మంత్రం'గా చెప్పవచ్చు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని సమాజం యొక్క సంపూర్ణ అభివృద్ధికి పునరంకితమౌతూ అకౌంటింగ్ వృత్తి పనిచేస్తుంది.

అకౌంటెన్సీ రంగంలో ఉత్తమ ఆచరణ మరియు నైపుణ్యాల కలయికతో నూతన దృష్టి కోణాలను మరియు ఆలోచనా ప్రక్రియలను ప్రపంచంలో మారుతున్న అవసరాలకు అనుగుణంగా ఈ వృత్తిని పరిపుష్టం చేయడమే ఈ అంతర్జాతీయ సదుస్సు నిర్వహించడం యొక్క ముఖ్య సారాంశం. ఈ రెండు రోజుల సదస్సులో గవర్నమెంట్ సెక్టార్, రెగ్యులేటర్స్, గ్లోబల్ అకౌంటెన్సీ ఫోరమ్స్, ఇండస్ట్రీ మరియు ప్రాక్టీషనర్లు పాల్గొని ప్రసంగించే అనేక సాంకేతికపరమైన సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది.

---

For editorial enquiries please contact: Srinivasulu on 9848042170.